ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.08.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ ఆహార, పోషకాహార భద్రతకు సంబంధించి భారత్ పరిష్కారాలు చూపడంలో నిమగ్నమై ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక లోక్ ఆదాలత్ కార్యక్రమం ఈరోజుతో ముగుస్తుంది.
3. కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ప్రత్యేక రాడార్లను, వాటి ఆపరేటర్లతో సహా తెప్పిస్తున్నట్లు సైన్యం తెలిపింది.
4. పారిస్ ఒలింపిక్స్ లో 8వ రోజైన ఈరోజు షూటింగ్ లో మహిళల 25 మీటర్ల పిస్టోల్ విభాగంలో మనుభాకర్ మూడో పతకాన్ని సాధించడానికి పోటీ పడనుంది.

**PM - AGRI ECONOMIST :** న్యూఢిల్లీలో నేడు 32వ అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. 65 ఏళ్ల తర్వాత భారత్‌లో ఈ సదస్సు జరుగుతోంది. ఈ సందర్భంగా మోదీ సదస్సును ఉద్దేశించి ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ఆహార, పోషకాహార భద్రతకు సంబంధించి భారత్ పరిష్కారాలు చూపడంలో నిమగ్నమై ఉందని అన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంస్కరణలతో బలోపేతం చేస్తూ రైతుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో పనిచేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగం కేంద్రప్రభుత్వ ఆర్థిక విధానానికి కేంద్రబిందువుపై ఉందని అన్నారు. భారత్ చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు పాలు, సుగంధద్రవ్యాల అతి పెద్ద ఉత్పత్తిధారిగా ఉందని అన్నారు. భారత్ రసాయనరహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోందని అన్నారు. 2024-25 కేంద్ర బడ్జెట్ లో సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రభుత్వం గత పదేళ్లలో ప్రతికూల వాతావరణాన్ని తట్టుకునే 19వందల కొత్త పంట వంగడాలను అందజేసిందని అన్నారు. వ్యవసాయ రంగంలో డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 10 కోట్ల రూపాయల నిధులను రైతుల ఖాతాలకు బదలాయించిందని తెలిపారు. **(NSD)**

**REV SC- LOK ADALAT :** సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక లోక్ ఆదాలత్ కార్యక్రమం ఈరోజుతో ముగుస్తుంది. వివిధ కక్షిదారులకు సాధ్యమైనంత త్వరగా, సులువుగా న్యాయం అందించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉంది. అత్యున్నత న్యాయస్థానం తన 75 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అందరికి అందుబాటులో త్వరితగతిన చౌకగా ప్రభావంతమైన న్యాయాన్ని ఈ లోక్ ఆదాలత్ లు అందిస్తాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘునాల్ మాట్లాడుతూ...సివిల్, భూసేకరణ, వివాహ సంబంధమైన వెయ్యికిపైగా కేసులు ఈ లోక్ ఆదాలత్ లో పరిష్కారమయ్యాయని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కరించుకోవడం భారతీయ సాంప్రదాయమని అన్నారు. **(NSD)**

**KERALA-WAYANAD :** కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రభావిత ప్రాంతాన్ని సైన్యం, జాతీయ విపత్తు నిర్వహణ బలగాలను ఇతర ఏజెన్సీలు మరిన్ని మృతదేహాల కోసం అన్వేషణ కొనసాగిస్తున్నాయి. శిధిలాల కింద మరింత లోతుగా వెతకడానికి రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఒక జేవర్ రాడార్, 4 రెకో రాడార్లను, వాటి ఆపరేటర్లతో సహా ఈరోజు న్యూఢిల్లీ నుంచి వాయుమార్గం ద్వారా తెప్పిస్తున్నట్లు సైన్యం తెలిపింది. ఈరోజు సహాయక చర్యలు మృతదేహాలను వెలికితీయడానికి అత్యవసర సేవలను పునరుద్ధరించడానికి వినియోగిస్తామని సైన్యం తెలిపింది. **(NSD)**

**PM CABINET SOCIAL MEDIA POST :** 50 వేల 655 కోట్ల రూపాయల వ్యయంతో 936 కిలోమీటర్ల మేరకు 8 జాతీయ హైస్పీడ్ రోడ్డు కారిడార్ నిర్మాణ ప్రాజెక్ట్ లకు కేంద్రమంత్రిమండలి ఆమోదం తెలిపిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మధ్యమం వేదికగా చేసిన పోస్టులో పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దేశంలో ఉద్యోగ అవకాశాలు పెరగడమే కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిపై కొన్ని రెట్లు ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. ఇది సమ్మిళిత భవిష్యత్తు భారతదేశం పట్ల ప్రభుత్వ నిబద్ధతను చూపుతోందని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. **(NSD)**

**REV FIN MIN-ITR :** 2024-25 ఆదాయపు పన్ను మదింపు సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది జూలై 31వ తేదీ వరకు రికార్డు స్థాయిలో ఏడు కోట్ల 28 లక్షల ఆదాయపు పన్ను రిటర్న్ లు ( ITRలు) దాఖలు అయ్యాయి. గత ఏడాది జూలై 31 వరకు దాఖలు చేసిన 2023-24 మదింపు సంవత్సరం మొత్తం దాఖలైన పన్ను రిటర్న్ల కంటే ఇది 7.5 శాతం ఎక్కువ అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ సంవత్సరంలో కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్న పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. 2024-25 ఆదాయపు పన్ను మదింపు సంవత్సరం కోసం దాఖలు చేసిన మొత్తం 7.28 కోట్ల ఆదాయ పన్ను రిటర్న్ లలో, పాత పన్ను విధానంలో దాఖలు చేసిన 2.01 కోట్ల రిటర్న్ లతో పోలిస్తే కొత్త పన్ను విధానంలో 5.27 కోట్లు రిటర్న్ లు దాఖలు అయ్యాయి. దాదాపు 72 శాతం పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్నారు, 28 శాతం మంది పాత పన్ను విధానంలో కొనసాగుతున్నారు. **(NSD)**

**OLYMPICS-STENCIL :** పారిస్ ఒలింపిక్స్ లో 8వ రోజైన ఈరోజు భారత మహిళ క్రీడాకారిణిల ప్రదర్శన జరగనుంది. భారత అథ్లెట్స్ ఈరోజు షూటింగ్, ఆర్చరీ, బాక్సింగ్, సైలింగ్, గోల్ఫ్ విభాగాల్లో పోటీ పడనున్నారు. ఒలింపిక్స్ లో ఒకే విడతలో రెండు పతకాలు సాధించిన మొదటి భారతీయురాలుగా నిలిచిన మనుభాకర్.. ఈరోజు షూటింగ్ లో మహిళల 25 మీటర్ల పిస్టోల్ విభాగంలో పోటీలో నిలవనుంది. ఇందులో ఆమె విజయం సాధిస్తే ఈరోజు మరొక పతకం ఆమె ఖాతాలో చేరనుంది. **(NSD)**

**TURKEY INSTAGRAM BLOCKED :** తుర్కియే సామాజిక మాధ్యమ వేదిక ఇన్‌స్టాగ్రామ్ సేవలను వినియోగదారులకు అందుబాటులో లేకుండా నిన్న నిలిపివేసింది. హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియే హత్యకు సంబంధించిన సంతాపాలను తెలియజేస్తూ చేసిన పోస్ట్ లను అమెరికాకు చెందిన ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా నిరోధించిందని టర్కీ ప్రభుత్వం ఆరోపించింది. టర్కిష్ ప్రెసిడెన్సీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ , ఫహ్రెటిన్ ఆల్టున్ , మెటా యాజమాన్యంలోని సామాజిక మ ధ్యమ వేదికను విమర్శించారు. ఈ సామాజిక మాధ్యమ వేదిక దోపిడీ , అన్యాయానికి సంబంధించిన ప్రపంచ వ్యవస్థకు పదేపదే తన సేవలను అందిస్తోందని మరో సామాజిక మాధ్యమ వేదిక X లో చేసిన పోస్ట్ లో, ఆల్టున్ ఆరోపించారు. ఇలాంటి వేదికలకు వ్యతిరేకంగా తుర్కియే ప్రభుత్వం భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుతూనే ఉంటుందని ఆల్టున్ అన్నారు. **(NSD)**

**CENTRE- ESA NOTIFICATION:** గుజరాత్ తో సహ మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు మొత్తం ఆరు రాష్ట్రాల్లో 56 వేల 800 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్న పశ్చిమ కనుమల ప్రాంతాన్ని పర్యావరణ పరంగా సున్నిత ప్రాంతం (Ecologically Sensitive Area)గా ప్రకటించేందుకు కేంద్రం తాజా ముసాయిదా ప్రకటనను విడుదల చేసింది. పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతంగా ప్రకటించిన తర్వాత, ఈ ప్రాంతాల్లో క్వారీయింగ్ , మైనింగ్, భారీ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి ఆర్థిక కార్యకలాపాలపై పరిమితి ఉంటుంది. దీని కోసం 60 రోజుల్లోగా ప్రజల నుంచి సూచనలు , అభ్యంతరాలను

కూడా ప్రభుత్వం ఆహ్వానించింది. ప్రజలు తమ సూచనలు , అభ్యంతరాలను esz-mef@nic.in ద్వారా ఇమెయిల్ చేయవచ్చు. **(NSD)**

**WEATHER-TELANGANA :** తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలోని ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్ , మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. **(NSD)**

**AAKASHAVANI MUSIC CONCERT:** రెండురోజుల పాటు జరిగే ఆకాశవాణి సంగీత విభావరి-2024 ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభంకానుంది. ఈ విభావరి ఆకాశవాణి రంగ భవన్ లో సాయంత్రం ఐదున్నర గంటలకు జరగుతుంది. పండిట్ రాజేంద్ర ప్రసన్న, పండిట్ జయతీర్థ మేవుండి, పండిట్ విశ్వమోహన్ బట్ లాంటి ప్రముఖ కళాకారులు ఈ విభావరిలో పాల్గొంటున్నారు. ఢిల్లీతో పాటుగా హైదరాబాద్, పాట్నా, జమ్మూ, షిల్లాంగ్, ఇంఫాల్, కటక్, బెంగళూరు, భోపాల్, చెన్నయ్, రాంచి లాంటి నగరాల్లో కూడా ఈ విభావరి వివిధ తేదీల్లో జరగనుంది. ప్రజాప్రసార సేవలో బలమైన ఆదర్శాల పునాదులతో ప్రారంభమైన ఆకాశవాణి భారతదేశ వారసత్వాన్ని భిన్న సంస్కృతులను పోషించడంలో అద్భుత పాత్ర పోషిస్తోంది. **(NSD)**

**KERALA-ARREST :** కేరళలోని అలప్పుజా జిల్లా మరారికులంలో మావోయిస్టు అగ్రనేత సిపి మొయిదీన్‌ను రాష్ట్ర పోలీసుల ఉగ్రవాదుల నివేదిక బృందం నిన్న అదుపులోకి తీసుకుంది. కొల్లాం నుంచి త్రిసూర్‌కు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులో ప్రయాణిస్తుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. కాగా మొయిదీన్ 36 కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. 2014 నుంచి పరారీలో ఉన్నాడు. **(NSD)**

**US 9/11 ACCUSED:** అమెరికాలో 9/11 దాడుల ప్రధాన సూత్రధారి, మరో ఇద్దరు నిందితులు చేసిన విజ్ఞప్తులపై ఒప్పందం జరగడంపై వచ్చిన వార్తలను అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఖండించారు. మీడియా కథనాల ప్రకారం దాడుల్లో పాల్గొన్న ఖాలీద్, షేక్ మహ్మాద్ మరో ఇద్దరు నిందితులు వాలీద్ బీన్, అటాష్, ముస్తాఫా హాల్ హాసావాయ్ తో వారి చేసిన విజ్ఞప్తులపై ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది. దీనికి

సంబంధించి అమెరికా అధికారులు ఆల్ ఖైదా జరిపిన ఈ దాడిలో చనిపోయిన 3 వేల మంది కుటుంబాలకు ఈ ఒప్పందాల ప్రకారం యావజ్జీవకారగార శిక్ష విధిస్తున్నట్లు తెలిపారు. **(NSD)**

**PM - AGRI ECONOMIST :** Prime Minister Narendra Modi has said that India is a food surplus country and engaged in providing solutions for global food security and global nutrition security. He said, government is strengthening the agriculture sector with reforms and measures aimed at improving the lives of farmers. Addressing the 32nd International Conference of Agricultural Economists in New Delhi today, Mr Modi said, agriculture is the center of government's economic policy. He said, India is the largest producer of Millets, milk, pulses and spices. Prime Minister said, India is promoting chemical-free natural farming. He said, in the Union Budget 2024-25, there is big focus on sustainable agriculture. Mr Modi said, government has provided one thousand 900 new climate-resilient varieties of crops in last ten years. He said, India is using digital technology in the agriculture sector and under the PM Kisan Samman Nidhi, funds are transferred in the bank accounts of ten crore farmers by one click.

**REV SC- LOK ADALAT :** Today is the last day of the special Lok Adalat organized by the Supreme Court. This initiative aims to provide justice to citizens in the simplest and quickest manner possible. Supreme Court has organized this initiative to commemorates the 75th anniversary of the Apex Court. The Lok Adalats offer accessible and efficient justice, which is swift and cost-effective. Addressing the function, Law and Justice Minister Arjun Ram Meghwal said, more than one thousand cases were resolved in this Lok Adalat. He said that cases related to civil, land acquisition and Matrimonial were resolved in this Lok Adalat. Mr Meghwal said that Indian culture has a tradition of resolution through mediation.

**KERALA WAYANAD :** In Kerala, the humanitarian assistance and disaster relief by the army is continuing in the landslide hit areas of Wayanad district. Rescue workers comprising the Army, NDRF and other agencies have fanned out in the affected area in their bid to look out for more bodies. Following a request by the state government, the army said it will airlift a Xaver Radar, four Recco radars along with operators from Delhi today, for deep search among the debris. It said the relief effort is being undertaken today mainly to recover bodies and to restore essential services.

**PM CABINET SOCIAL MEDIA POST :** Prime Minister Narendra Modi has said that Union Cabinet's approval of eight National High-Speed Road Corridor Projects at an expenditure of over 50 thousand crore rupees will have a multiplier effect on country's economic growth and will boost employment opportunities. In a social media post, Mr Modi said that it also highlights government's commitment to a futuristic and connected India.

**TURKEY INSTAGRAM BLOCKED :** Turkey blocked the access of social networking platform Instagram in the country yesterday. The Turkish government has accused Meta, the US-based parent company of Instagram of blocking condolence posts on killing of Hamas leader Ismail Haniyeh. Turkish presidency’s communications director, Fahrettin Altun, criticised the Meta-owned platform. In a social media post on X, Mr Altun accused the platform of repeatedly serving the global system of exploitation and injustice. He said that the Turkish government will continue to defend freedom of expression against these platforms.

**KERALA-ARREST :** In Kerala, the Anti-Terrorist Squad of the State Police arrested Maoist leader C P Moideen from Mararikulam in Alappuzha district yesterday. He was taken into custody while travelling on a State Road Transport Corporation bus from Kollam to Thrissur. Moideen is an accused in 36 cases. He was absconding since 2014.

**CENTRE- ESA NOTIFICATION :** The Centre has issued a fresh draft notification to declare over 56 thousand 800 square kilometres of the Western Ghats across six states as an Ecologically Sensitive Area (ESA). These states are Gujarat, Maharashtra, Goa, Karnataka, Kerala and Tamilnadu. The government has also invited suggestions and objections from the public within 60 days. People can email their suggestions and objections at esz-mef@nic.in After declaration of Ecologically Sensitive Area, there will be restriction on economic activities such as quarrying, mining, and large infrastructural development in these areas.

**WEATHER-TELANGANA :** In Telangana, Meteorological Department predicted light to moderate rain at a few places across the state for next two days. Thunderstorm accompanied with Lightning and gusty winds, of 30-40 kmph, is likely to occur at isolated places in Adilabad, Komaram Bheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagital, Jayashankar Bhupalapally, Mulugu, Bhadradri Kothagudem, Kamareddy districts of Telangana.

**REV FIN MIN-ITR :** A record seven crore 28 lakh Income-tax Returns (ITRs) have been filed for Assessment Year 2024-25 till 31st July this year. The Finance Ministry said in a statement that this is 7.5 percent more than the total ITRs for Assessment Year 2023-24 filed till 31st July, last year. An increasing number of taxpayers have opted for the New Tax Regime this year. Out of the total ITRs of 7.28 crore filed for Assessment Year 2024-25, 5.27 crore have been filed in the New Tax Regime compared to 2.01 crore ITRs filed in the Old Tax Regime. About 72 percent of taxpayers have opted for the New Tax Regime, while 28 percent continue to be in the Old Tax Regime.

**AAKASHAVANI MUSIC CONCERT:** A two-day Akashvani Music Concert - 2024 will begin today in New Delhi. The Concert will be held at Akashvani's Rang Bhavan from 5.30 PM onwards. Renowned artistes including Pt. Rajendra Prasanna, Pt. Jayateerth Mevundi and Pt. Vishwa Mohan Bhatt will perform in the music concert. In addition to Delhi, the Akashvani Music Concert is also being held in varrious cities including Hyderabad, Patna, Jammu, Shilong, Imphal, Cuttack, Bengaluru, Bhopal, Chennai and Ranchi on different days. Well founded on the ideals of Public Service Broadcast, Akashvani has played a stellar role in nurturing India’s Heritage and fortifying its diversified culture.

**OLYMPICS-STENCIL :** India's women power will be on display on day 8th at the Olympic Games in Paris today. Indian athletes will be seen in action in the fields of Shooting, Archery, Boxing, Sailing and Golf. In Shooting, Manu Bhaker, who has already made history by becoming the first Indian to win two medals in single edition of Olympics, will eye for her third medal today as she will be in action in the finals of Women’s 25 meters pistol event at 1 PM.

**US 9/11 ACCUSED :**US Defence Secretary Lloyd Austin has scraped a plea agreement for accused 9/11 attacks mastermind and two other defendants. According to media reports, the move comes two days after the military commission at Guantanamo Bay, Cuba, announced it had reached plea deals with Khalid Sheikh Mohammed and two accused accomplices, Walid bin Attash and Mustafa Al-Hawsawi, in the attacks. The US authorities had sent letters to families of the nearly 3,000 people killed in the Al-Qaeda attacks, which said the three would serve life sentences as per the plea agreement. Some families of the attack's victims condemned the deal for cutting off any possibility of full trials and possible death penalties. Accused mastermind Mohammed and the other two defendants had been expected to formally enter their pleas under the deal as soon as next week.